


### నేడు భద్రాద్రి, ఖమ్మం జిల్లాల్లో టీజీఈజేఏసీ చైర్మన్

# వి.లచ్చిరెడ్డి పర్యటన

ఖమ్మం **బ్యూరో, కెరటం న్యూస్**

పాత పెన్షన్ విధానం సాధనే లక్ష్యంగా టీజీసీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో జరుగుతున్న ముఖాముఖి యాత్రలో భాగంగా టీజిఈజెఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లాలలో పర్యటించనున్నారని గ్రామ పాలన ఆఫీసర్ల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు టీజీఈ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి భద్రాద్రి, ఖమ్మం జిల్లా పర్యటన షెడ్యూల్‌ను గరికె ఉపేంద్రరావు బుధవారం సాయంత్రం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. లచ్చిరెడ్డి గారి పర్యటన షెడ్యూల్ ప్రకారం.. గురువారం(నేడు) ఉదయం 09:00 గంటలకు భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి దర్శనంతో టీజీఈజేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి గారి పర్యటన ప్రారంభమవు తుందన్నారు. శ్రీసీతారాముల వారి ప్రత్యేక దర్శనం అనంతరం తరువాతి కార్యక్రమాలు (భద్రాద్రి జిల్లా) పిఓఐటీడిఏ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం ఎస్‌డిసి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం, ఎస్‌డిసి కార్యాలయం, పాల్వంచ ఐడిఓసి భద్రాద్రి, ఆర్‌డిఓ కార్యాలయం ఇతర కార్యాలయాలు సందర్శించి ఉద్యోగులను నేరుగా కలిసి వారితో మాట్లాడతారని గరికె ఉపేంద్రరావు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 01:30 గంటలకు భోజన విరామం ఉంటుందని ఉపేంద్రరావు తెలిపారు. అనంతరం భద్రాద్రి జిల్లా తరువాత ఖమ్మం జిల్లా పర్యటన (మధ్యాహ్నం 03:00 గంటల నుండి) ప్రారంభమౌతుందన్నారు. తొలుత ఐడిఓసి ఖమ్మం, ఖమ్మం ఆర్‌డిఓ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు సందర్శిస్తారు. కావున, ఈ ముఖాముఖి యాత్రను విజయవంతం చేయడానికి ఖమ్మం జిల్లాలోని సీపీఎస్ ఉద్యోగులు, అనుబంధ సంఘాల ఉద్యోగులు, ప్రతి ఒక్కరూ తప్పకుండా అధిక సంఖ్యలో పాల్గొన వలసిందిగా గ్రామ పాలన ఆఫీసర్ల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

